డీవైడర్‌ను ఢీకొట్టిన కారు

ఇచ్చోడ, అక్టోబర్ 30 : మండలంలోని ఇస్లాంనగర్, సాత్ నంబర్ సమీపంలో ఎన్ హెచ్44 జాతీయ రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన గిరి నిర్మల్ వైపు భార్య కుమార్తెతో కారులో వెళ్తుండగా డివైడర్ ఢీకొట్టారు. కారు బోల్తా పడింది. స్థానికులు వారిని కాపాడి అంబులెన్స్‌లో ఆదిలాబాద్‌కు రిమ్స్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్ఐ తిరుపతిని వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

కేసు నమోదు

కుంటాల, అక్టోబర్ 30 : కుంటాల శివారులో మోటారు పంపు విద్యుత్ స్టార్టర్లను దొంగలించిన నిందితులను రైతుల ఫిర్యాదు మేరకు అదుపులో తీసుకొని కేసు నమోదు చేస్తున్నట్టు ఎస్ఐ భాస్కరాచారి తెలిపారు.

డీఎస్పీకి వినతి

ఎదులాపురం, అక్టోబర్ 30 : ఆదిలాబాద్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జమియత్ ఉలేమా ఏ హింద్ ప్రతినిధులు డీఎస్పీ జీవన్ రెడ్డిని కోరారు. దీపావళి సందర్భంగా వినాయక చౌక్ వద్ద కలర్ ముగ్గులు విక్రయిస్తున్న ఓ వర్గం యువకులు వ్యాపారాన్ని ధ్వంసం చేసి, నష్టం కలిగించిన నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. డీఎస్పీకి విన్నవించిన వారిలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, ముస్లిం పెద్దలు, యువకులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఖానాపూర్, అక్టోబర్ 30: ప్రజా సమస్యల పరిష్కారానికి మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్, 12 వార్డుల ప్రత్యేక అధికారులతో సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు, వార్డు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలి

తలమడుగు /ఇంద్రవెల్లి/నార్నూర్/బేల/బోథ్ అక్టోబర్ 30 : అక్టోబర్ 30 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఎన్యుమరేటర్లను జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, సిబ్బందికి సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గజానన్, తహసీల్దార్ రాజమోహన్, ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, అధికారులు పాల్గొన్నారు. ఇంద్రవెల్లి మండలంలో డీఆర్డీవో(మండల ప్రత్యేక అధికారి)సాయన్న, నార్నూర్ మండలంలో ప్రత్యేకాధికారి గంగధార్, బోథ్ మండలంలో మండలంలో ప్రత్యేకాధికారి వాజిద్ అలీ, బేల మండలంలో ప్రత్యేకాధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్ సర్వేపై అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.

పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలి : డీఎంవో

బోథ్, అక్టోబర్ 30 : బోథ్ మార్కెట్ పరిధిలోని జిన్నింగ్ మిల్లులో పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్ సూచించారు. బుధవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో జిన్నింగ్ ఫ్యాక్టరీల యజమానులతో సమావేశం నిర్వహించారు. బోథ్‌లోని మూడు జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో నవంబర్ 8న కొనుగోళ్లు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసినట్లు యజమానులు తెలిపారు. సొనాలలో నవంబర్ 7న ప్రారంభిస్తామని తెలిపారు.

సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రయోగాల ప్రదర్శన

జైనథ్, అక్టోబర్ 30 : తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో జైనథ్ మండలంలోని లక్ష్మీపూర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రయోగాలను ప్రదర్శన నిర్వహించినట్లు హెచ్ఎం పోరెడ్డి అశోక్ తెలిపారు. భౌతిక, రసాయన, జీవశాస్త్రాల్లోని 35 ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు సత్యనారాయణ వాసుకి ఉపాధ్యాయులు హనుమంతరావ్, నారాయణ పాల్గొన్నారు.

తాంసి మండలంలో క్షేత్ర దినోత్సవం

ఎదులాపురం,అక్టోబర్ 30:మహారాష్ట్ర నాగ్‌పూర్ కేంద్రీయ పత్తి పరిశోధనా సంస్థ సహకారంతో చేపడుతున్న అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు అనే అంశంలో తాంసి మండలంలోని గొట్కూరి గ్రామంలో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వై. ప్రవీణ్‌కుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ కే.రాజశేఖర్, ప్రాజెక్టు వైపీలు, తాంసి ఏఈవో నగేశ్ ఉన్నారు.

మట్టి తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

తలమడుగు, అక్టోబర్ 30 : మండలంలోని దేవాపూర్‌లో బుధవారం మట్టిని తరలిస్తున్న లారీలను గ్రామస్తులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ఓ వ్యక్తి చెరువుల్లోని మట్టి తవ్వి అతని వ్యవసాయ భూమిలోనే నిల్వ చేశాడు. ఆ మట్టిని వ్యవసాయేతర పనులకు తరలిస్తుండడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ విషయంగా తహసీల్దార్‌ను వివరణ కోరగా మైనింగ్ శాఖకు తెలిపి సదరు వ్యక్తిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యుత్ చార్జీల భారాన్ని తప్పించిన బీఆర్ఎస్

- మాజీ మంత్రి జోగురామన్న
- ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన పార్టీ శ్రేణులు

ఖానాపూర్‌లో స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

ఎదులాపురం, అక్టోబర్30 : విద్యుత్ చార్జీలను పెంచకుండా ఇటీవల ఈఆర్సీ కమిటీ తీసుకున్న నిర్ణయం వెనుక బీఆర్ఎస్ ప్రధాన పాత్ర పోషించిందని, దీని ద్వారా ప్రజలపై రూ.18,500 కోట్ల అదనపు విద్యుత్ భారం తప్పిందని బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పార్టీ నేతలతో కలిసి మాజీ మంత్రి జోగు రామన్న పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపు విషయంలో ఈఆర్సీ కమిటీ చేపట్టిన అభిప్రాయం సేకరణలో, ఇతరత్రా సమావేశాల్లో తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టమైన అభిప్రాయాన్ని వెల్లడిండంతో ప్రజలకు చార్జీల భారం తప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుత్ మనోహర్, రోకండ్ల రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్లు, మెట్టు ప్రహ్లాద్, యాసం నర్సింగ్ రావు. సేవ్వా జగదీశ్, మాజీ ఎంపీపీలు గంద్రత్ రమేష్, మర్శెట్టి గోవర్ధన్, యూనిస్ అక్బనీ, సాజిద్‌ఉద్దీన్, కొమురి రాజు, అప్కాం గంగయ్య, పురుషోతం,పండ్ల శ్రీనివాస్, బట్టు సతీశ్, తదితరులు పాల్గొన్నారు..

భైంసా, అక్టోబర్, 30: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం భైంసాలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముథోల్ నియోజకవర్గ నాయకులు విలాస్ గాదేవార్, రాజేశ్, సురేశ్, రావుల పోశెట్టి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

బోథ్, అక్టోబర్ 30 : మండలంలోని బాబెర గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంబురాల్లో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు శ్రీధర్ రెడ్డి, సురేశ్, బాబుసింగ్, బొడ్డు శ్రీనివాస్, అల్లకొండ ప్రశాంత్, మాజీ ఉప సర్పంచ్ రవి, రుప్‌చంద్, ఇష్తేకర్ పాల్గొన్నారు.

ఖానాపూర్, అక్టోబర్ 30: ఖానాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి జై తెలంగాణ..జై కేసీఆర్.. జైజై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం పటాకులు కాల్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గౌరికర్ రాజు, రాజగంగన్న, ప్రదీప్, శ్రావణ్, రాజన్న, శ్రీనివాస్, చంద్రవాస్, నరేశ్, దివాకర్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

సోన్, అక్టోబర్ 30 : నిర్మల్ మండలంలోని కొండాపూర్ గ్రామం వద్ద గల తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు నిర్వహించారు. మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త రాంకిషన్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ సుభాష్ రావు, పట్టణాధ్యక్షుడు మారుగొండ రాము, నాయకులు చంద్రశేఖర్‌గౌడ్, కృష్ణారెడ్డి, జీవన్‌రావు, నజీరొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో దీపావళి వేడుకలు

నిర్మల్‌లో దీపావళి వేడుకల్లో పాఠశాల విద్యార్థినులు

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 30 : నిర్మల్ పట్టణంలోని చాణక్య పాఠశాల, వాసవి కిడ్స్, వాసవి ఉన్నత పాఠశాల, వాసవి వరల్డ్ పాఠశాల, వశిష్ట ఇంపర్స్ ఈ టెక్నో పాఠశాల, బచ్‌పన్ పాఠశాల, బాష్యం ఉన్నత పాఠశాల, విజయ ఉన్నత పాఠశాల, శాంతినికేతన్ ఉన్నత పాఠశాల, శ్రీ విద్యానికేతన్ పాఠశాలతో పాటు ఇతర పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు వివరించారు.

బోథ్, అక్టోబర్ 30 : మండలకేంద్రంలోని నాగభూషణం పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. రంగు రంగులతో హ్యాపి దీపావళి అంటూ ముగ్గు వేశారు. దీపాలను వెలగించారు. పండుగ విశిష్టతను ప్రధానోపాధ్యాయుడు కిశోర్‌కుమార్ వివరించారు.

దండారీలకు చెక్కుల అందజేత

ఇచ్చోడ(సిరికొండ), అక్టోబర్ 30 : సిరికొండ మండలంలోని కేసు పటేల్ గూడ, జాకీర్‌గూడ, సుంకిడి గ్రామాల్లో దండారీ వేడుకల్లో ఆదివాసులతో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నృత్యాలు చేశారు. అనంతరం 20 దండారీలకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు యాదవుల, మాజీ సర్పంచ్ రోహిదాస్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన సప్తాహ వేడుకలు

శోభయాత్రలో భజనలు చేస్తున్న భక్తులు

కుభీర్, అక్టోబర్ 30 : మండలంలోని పార్డి(కే)లోని దక్షిణముఖి ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 23న ప్రారంభమైన తాళ సప్తాహ వేడుకలు బుధవారం ముగిశాయి. ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. కీర్తనలు చేసిన అందేగావ్‌కు చెందిన బాబు మహరాజ్, పోచయ్య మహరాజ్, తాళకరీను సన్మానించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ బందెల శంకర్, మాజీ సర్పంచ్ ఆకుల గంగాధర్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన వైభవ్

విద్యార్థి వైభవ్

కుభీర్, అక్టోబర్ 30 : కుభీర్‌కు చెందిన తగిలెపల్లి శ్రీనివాస్-మనీష దంపతుల కుమారుడైన టీ.వైభవ్ ఇటీవల జరిగిన కౌన్సెలింగ్‌లో ఎంబీబీఎస్‌లో ఓపెన్ కేటగిరిలో సీటు సాధించి మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇటీవలే జాయిన్ అయ్యాడు. కుభీర్ వచ్చిన ఎలాంటి కోచ్చింగ్ లేకుండా సీటు సాధించినందుకు వైభవ్‌కు బుధవారం గ్రామస్తులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

దిగంబర్ మాశెట్టివార్ మృతిపై సంతాపం

భైంసా, అక్టోబర్, 30: భైంసా మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ మాశెట్టివార్ ఇటీవల మృతి చెందడంతో బుధవారం భైంసా మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దిగంబర్ సేవలను ఎమ్మెల్యే రామరావు పటేల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సబియా బేగం, వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి వినతి

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 30 : సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాద్‌లో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరి రావు, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు. టీయూఎఫ్ఐడీసీ, ఎస్‌డీఎఫ్ ద్వారా పెండింగ్‌లో రూ.80 కోట్లు నిధులు విడుదల చేయాలని, పాత సీటీలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన 173 మందికి నష్టపరిహారం కింద డబుల్‌బెడ్ రూంలు అందించాలని కోరారు. పాత తహసీల్ కార్యాలయం వద్ద తాత్కాలిక కూరగాయల మార్కెట్ కోసం కోటి రూపాలయలు విడుదల చేయాలని విన్నవించారు.

హౌసింగ్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

భైంసా, అక్టోబర్, 30 : ముథోల్ నియోజకవర్గంలో ఉన్న హౌసింగ్ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వినతి పత్రం అందించారు. భైంసాలో నిర్మించిన 660 డబుల్ బెడ్రూంలకు ఫ్లోరింగ్, నీటి సరఫరాలు, విద్యుత్ సరఫరా ఇతర అవసరాలు పూర్తి చేయడానికి నిధులు తొందరగా మంజూరు చేయాలని కోరారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ముథోల్, అక్టోబర్, 30 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చయ్య పిలుపునిచ్చారు. ముథోల్‌లో డిగ్రీ కళాశాలలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రోళ్ల రమేశ్, గౌరవ అధ్యక్షుడు సుదర్శన్, ఉపాధ్యక్షుడు తాటివార్ రమేశ్, వరగంటి జీవన్, లెక్చరర్లు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

పెంబి, అక్టోబర్ 30: కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, రైతు భరోసా, అన్ని రకాల వడ్ల బోనస్, 58 ఏండ్ల వయస్సు నిండిన రైతులకు, వ్యవసాయ కూలీలకు రూ.10 పింఛన్ అందించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు నంది రామయ్య డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం పంటలకు మద్దతు ధరలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసయ్య, భోజన్న, ఎల్లయ్య, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్,30: మున్సిపాలిటీలోని 42 వార్డులో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డా.ఏపీజే అబ్దుల్ కలాం ఎడ్యుకేషనల్ సొసైటీ, వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బుధవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండీ అజరాద్దీన్, సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు

భైంసా, అక్టోబర్, 30 : లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో రామ మందిర నిర్మాణానికి రూ. 50 లక్షల నిధులు మంజూరయ్యాయి. మంజూరైన కాపీని బుధవారం ఎమ్మెల్యే రామరావు పటేల్ గ్రామస్తులకు అందజేశారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పూలమాల శాలువాతో సత్కరించారు. ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ పృథ్వీరాజ్, వీడీసీ అధ్యక్షులు అలూరి శేఖర్ రెడ్డి, నారాయణ, అనిల్, రమేష్, శంకర్, రాజు, భోజరాం తదితరులు ఉన్నారు.

ఆయిల్ పామ్ తోటల సందర్శన

లోకేశ్వరం, అక్టోబర్, 30 : లోకేశ్వరం మండలంలోని పిప్రి, నగర్ గ్రామాల్లో ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించారు. ఫ్రీ యూనిక్ ఇండియా ఆయిల్ ఫామ్ భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ ఆడెపు శేఖర్ రైతులకు సాగుపై పలు సూచనలు చేశారు. ఆయన వెంట నగర్ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, రైతులు, మండల ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి సంతోష్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన డీఆర్వోకు సన్మానం

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 30 : నిర్మల్ డీఆర్వోగా పని చేసిన భుజంగ్ రావు ఖమ్మం జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా బుధవారం కలెక్టరేట్‌లో ఆయనను కలెక్టర్ అభిలాష అభినవ్ మొమెంటో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షం..రైతన్నకు నష్టం

దస్తురాబాద్,అక్టోబర్30 : మండలంలోని ఉరుములతో, పిడుగులతో కూడిన భారీ వర్షం బుధవారం కురిసింది. చేతికి వచ్చిన వరి పంట దెబ్బతినడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.

ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్‌కు అభినందనలు

బాసర, అక్టోబరు 30 : బాసర ట్రిపుల్‌ఐటీ నూతన ఇన్‌చార్జి వీసీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఏ. గోవర్ధన్‌కు బుధవారం ట్రిపుల్‌ఐటీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘం తరుపున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ సంఘం సభ్యులు నవకాంత్, వాసు, శైలేశ్, శ్రీనివాస్, పద్మారావు, మధు, తదితరులు పాల్గొన్నారు. బెంగళూరులోని క్రైస్ట్ విశ్వవిద్యాలయంలో సౌత్ ఇంటర్ యూనివర్సిటీ బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్, స్పోర్ట్స్ స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు, అధ్యాపకులు అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఆదిలాబాద్ శాఖ (00221)
GMR టవర్స్, సినిమా రోడ్, నేతాజి చౌక్, ఆదిలాబాద్-504 001.

తేది:24/10/2024

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ వారికి: రుణగ్రహీత(లు)/ సహ-దరఖాస్తుదారు: 1) శ్రీ పపిన్‌వార్ యోగేశ్ తండ్రి శ్రీ పపిన్‌వార్ సూర్యాకాంత్, ఫ్లాట్ నెం.102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ బాలాజి రెణుక రెసిడెన్సీ, ద్వారకానగర్, ఆదిలాబాద్-504001. హామీదారు: 2) శ్రీ అశోక్ నాలం తండ్రి నాలం బాపురావు, ఇం.నెం.5-4-54, అశోక్ రోడ్, ఆదిలాబాద్, తెలంగాణ-504001.

సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

ఇందులో చిరునామాదారు నెం. 1 అయిన మీరు మా ఆదిలాబాద్ శాఖ నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు బకాయి/వాయిదా/వడ్డీ చెల్లింపులో విఫలమైనందున మరియు ఖాతాల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ మరియు ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నియమాలకు అనుగుణంగా RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా 27-03-2024 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. మీ ఖాతాలలో బకాయి 30-09-2024 నాటికి రూ. 10,12,860.52 (పది లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల అరవై రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే). పైన తెలిపిన ఖాతాలో నెం.1 అయిన మీ నుండి బ్యాంక్‌కు గల బకాయి మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఖాతా నెం. & వసతి	30-09-2024 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ 30-05-2024 నుండి 30-09-2024 వరకు వర్తింపుతో	అపరాధ వడ్డీ (సింపుల్)	బ్యాంక్ ద్వారా భరించబడిన వ్యయం/ ఛార్జీలు	30-09-2024 తేదీ నాటికి మొత్తం బకాయిలు
	(రూ. లలో)	(రూ. లలో)	(రూ. లలో)	(రూ. లలో)	(రూ. లలో)
002230100036729 (HLPGN)	9,43,666.52	69,194.00	0.00	0.00	10,12,860.52

మొత్తం బకాయిలు: రూ. 10,12,860.52 (పది లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల అరవై రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే).

శ్రీ పపిన్‌వార్ యోగేశ్ నుండి బ్యాంక్‌కు బకాయి అయిన నగదు లేదా నగదు బకాయి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయుటకు డాక్యుమెంట్లు బ్యాంకు పేరున డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేశారు మరియు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా విధానం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడినది.

తనఖాపెట్టబడిన స్థిరాస్తి దిగువ వివరించబడినది

టీచర్స్ కాలనీ, దస్నాపూర్ గ్రామం మరియు మండలం మరియు జిల్లా ఆదిలాబాద్ మావల జిపి, రిజిస్ట్రార్ మరియు సబ్ రిజిస్ట్రార్ పరిధి ఆదిలాబాద్, మండలం మరియు జిల్లా ఆదిలాబాద్ వద్ద గల, కామన్ మరియు పార్కింగ్ ఏరియాతో కలిపి, 1100 చ.అ. బిల్టప్ ఏరియా గల శ్రీ బాలాజి రెణుక రెసిడెన్సీ వద్ద గల, గ్రౌండ్ ఫ్లోర్‌పై ఫ్లాట్ నెం.102 కలిగిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ యావత్తు, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ, పడమర: కారిడార్, ఉత్తరం: డక్ట్/ ఫ్లాట్ నెం.101, దక్షిణం: డక్ట్/ ఫ్లాట్ నెం.103, అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు: 30' వెడల్పు రోడ్, పడమర: 30' వెడల్పు రోడ్, ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: పొరుగువారి ప్లాట్.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటుగా 30-09-2024 నాటికి రూ. 10,12,860.52 (పది లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల అరవై రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే)ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని ఉపయోగించడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ యొక్క అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించాల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

ప్రచురణ తేది: 31-10-2024, ప్రదేశం: ఆదిలాబాద్. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

గుజరాత్ తరహాలో పత్తి పంటకు ధర కల్పించాలి

ఎదులాపురం, అక్టోబర్ 30 : గుజరాత్‌లో అందిస్తున్న మాదిరిగా జిల్లాల్లో పత్తి పంటకు ధర నిర్ణయించాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. గుజరాత్ తరహాలో ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పక్షాన మొండి వైఖరి అవలంబిస్తున్నాయన్నారు. గుజరాత్ పర్యటనకు సైంటిస్టులతోపాటు ప్రత్యేక బృందాన్ని ఇప్పించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఇక్కడ రౌత్ మనోహర్, రోకండ్ల రమేష్, మెట్టు ప్రహ్లాద్, గండ్రత్ రమేష్, సెవ్వా జగదీశ్, కుమ్ర రాజు, వేణు యాదవ్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

'కొడుకా న్యాయం చేయాలి'

తాంసి(భీంపూర్), అక్టోబర్ 30 : భీంపూర్ మండల పర్యటనలో భాగంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను అదే గ్రామానికి చెందిన ఒక అవ్వ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను హత్తుకొని 'కొడకా న్యాయం చేయాలని' తన గోడును ఎమ్మెల్యేతో వినిపించింది. స్పందించిన ఎమ్మెల్యే అండగా ఉంటామని, ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను హత్తుకొని గోడు వినిపిస్తున్న అవ్వ గోడును వినడాన్ని చూసిన ప్రజలు ఎమ్మెల్యే అందరివాడని మెచ్చుకున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాంసి, అక్టోబర్ 30 : మండలంలోని హస్నాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ఏఎంసీ చైర్మన్ చందర్ రెడ్డి తండ్రి ఎల్మా నర్సింగ్ రెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యారు. బుధవారం కుటుంబ సభ్యులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండల నాయకులతో కలిసి పరామర్శించారు. ప్రగాఢ సానుభుతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, మహేందర్, రఘు, అశోక్ ఉన్నారు.

గిరిజన కళాకారుల ప్రదర్శన

చిత్ర కళా ప్రదర్శనను చూస్తున్న రాష్ట్రపతి ముర్ము

ఉట్నూర్, అక్టోబర్30 : న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో కల్చరల్ సెంట్రల్‌లో గిరిజన కళాకారులు చిత్రాలను మంగళవారం ప్రదర్శించారు. ఇందులో ఉట్నూర్ డిగ్రీ కళాశాల విద్యార్థి మడావి ఆనంద్ రావు పాల్గొని తన చిత్రాలను ప్రదర్శించారు. వాటిని రాష్ట్రపతి ముర్ము చూసి కళాకారుడిని అభినందిస్తూ ప్రశంసాపత్రం అందించారు. అనంతరం రాష్ట్రపతి ఎక్స్ వేదికగా పోస్ట్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్ పేర్కొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

సోన్/దిలావర్‌పూర్/కుంటాల/నర్సాపూర్ జీ, అక్టోబర్ 30: ప్రతి ఇంటికెళ్లి సమగ్ర సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జడ్పీ సీఈవో గోవింద్ అన్నారు. బుధవారం సోన్‌లోని రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై పలు సూచనలు చేశారు. దిలావర్‌పూర్ మండలంలో ఎంపీడీవో అరుణారాణి, కుంటాల మండలంలోని డీపీవో, ప్రత్యేకాధికారి శ్రీనివాస్, నర్సాపూర్(జీ) మండలంలో ప్రత్యేకాధికారి అంజిప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్,30: ప్రతి ఒక్కరూ తమ విధులను క్రమశిక్షణతో నిర్వర్తించి బాధ్యతాయుతంగా మెలగాలని జిల్లా ఎస్పీ జానకీషర్మిల అన్నారు. జిల్లా పోలీస్ సాయుధ దళ ముఖ్య కార్యాలయంలో బుధవారం హోంగార్డు ఆఫీసర్స్‌తో పరేడ్ నిర్వహించారు. అధికారుల పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శేఖర్, రామ్‌నిరంజన్, రమేశ్, రామకృష్ణ, ఆర్ఎస్ఐలు వినోద్, దేవేందర్, రవికుమార్, రాజశేఖర్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

ఎస్సై, ఏఆర్ఎస్ఐలకు సన్మానం..జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం దిలావర్‌పూర్ ఎస్ఐగా పనిచేస్తున్న రాజేశ్వర్‌గౌడ్, సాయుధ దళ పోలీస్ విభాగం ఏఆర్ఎస్ఐ విఠల్ రిటైర్డ్ అవుతున్న సందర్భంగా వారిని ఎస్పీ జానకీ షర్మిల సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏవో యూనస్ అలీ, ఆర్ఐలు రామ్ నిరంజన్, శేఖర్, రమేశ్, రామకృష్ణ, ఆర్ఎస్సైలు పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు విరసత్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.

సీబీఐ విచారణ వేగవంతం చేయాలి

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 30 : కలకత్తా మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ అభయపై హత్యాచారం ఘటనలో సీబీఐ దర్యాప్తును వేగవంతం చేసి నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్ అన్నారు. ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా బుధవారం ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానలో వైద్యులతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రుక్మిణి, దయామణి, దుర్గం లింగన్న, మద్దినేని చిన రాజన్న తదితరులున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
ఆదిలాబాద్ శాఖ (00221)
GMR టవర్స్, సినిమా రోడ్, నేతాజి చౌక్, ఆదిలాబాద్-504 001.

REF No. RON/CRLD/056/2024-25 తేది: 24-10-2024

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ వారికి: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) మెసర్స్ జీఎమ్ రావు కాటన్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ గాదెవార్ వినోద్ కుమార్ తండ్రి స్వర్గీయ మనోహర్, సర్వే నెం.55 మరియు 56, రాంపూర్ రోడ్, ఆదిలాబాద్-504001. 2) శ్రీ గాదెవార్ వినోద్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్) తండ్రి స్వర్గీయ మనోహర్ రావు, 4-2-164/14/2, రాణి సతీజి కాలనీ, గాంధీ చౌక్ సమీపాన, ఆదిలాబాద్-504001. 3) శ్రీ గాదెవార్ అజయ్ కుమార్ (డైరెక్టర్) తండ్రి గాదెవార్ అశోక్ కుమార్, 4-2-257/1, వినాయక్ చౌక్, ఆదిలాబాద్-504001. 4) శ్రీ గాదెవార్ అశోక్ (డైరెక్టర్) తండ్రి మనోహర్ రావు, 4-2-653, వినాయక్ చౌక్, కాటన్ మార్కెట్, ఆదిలాబాద్-504001. 5) శ్రీమతి సరిత గాదెవార్ (హామీదారు) భర్త గాదెవార్ వినోద్ కుమార్, 4-2-164/14/2, రాణి సతీజి కాలనీ, గాంధీ చౌక్ సమీపాన, ఆదిలాబాద్-504001. 6) శ్రీ జవాజి ప్రకాష్ రావు (హామీదారు) తండ్రి జవాలి విఠల్ రావు, 4-4-703, భుక్తాపూర్, ఆదిలాబాద్-504001. 7) శ్రీమతి అనిత గాదెవార్ (హామీదారు) భర్త గాదెవార్ అశోక్ కుమార్, 4-2-653, వినాయక్ చౌక్, కాటన్ మార్కెట్, ఆదిలాబాద్-504001.

సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

ఇందులో చిరునామాదారు నెం. 1, 2, 3 మరియు 4 అయిన మీరు మా ఆదిలాబాద్ శాఖ (00221) నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు మరియు బకాయి/వాయిదా/వడ్డీ చెల్లింపులో విఫలమైనందున మరియు ఖాతాల నిర్వహణ సంతృప్తికరంగా లేనందున ఇన్‌కమ్ రికగ్నిషన్ మరియు ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నియమాలకు అనుగుణంగా RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా 28-09-2024నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. మీ ఖాతాలలో బకాయి 30-09-2024 నాటికి రూ. 4,28,01,952.78(నాలుగు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ఒక వేయి తొమ్మిది వందల యాభై రెండు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే). పైన తెలిపిన ఖాతాలో నెం.1, 2, 3 మరియు 4 అయిన మీ నుండి బ్యాంక్‌కు గల బకాయి మొత్తం వివరాలు దిగువ ఇవ్వబడినవి:

ఖాతా నెం. & వసతి (SGNNI-SSI)	NPA తేదీ నాటికి అనగా 30-09-2024 నాటికి బకాయి మొత్తం (రూ.లలో)	వ ర్తించని వడ్డీ 30-09-2024 వరకు (రూ.లలో)	అపరాధ వడ్డీ (సింపుల్) (రూ.లలో)	బ్యాంక్ ద్వారా భరించబడిన వ్యయం/ ఛార్జీలు (రూ. లలో)	NPA తేదీ అనగా 30-09-2024 నుండి అందిన క్రెడిట్స్	30-09-2024 తేదీ నాటికి మొత్తం బకాయిలు (రూ. లలో)
002230100061576	4,16,10,840.78	11,91,112.00	0.00	0.00	0.00	4,28,01,952.78

మొత్తం బకాయిలు: రూ. 4,28,01,952.78 (నాలుగు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ఒక వేయి తొమ్మిది వందల యాభై రెండు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే).

1) శ్రీ గాదెవార్ వినోద్ కుమార్ తండ్రి శ్రీ మనోహర్ రావు, 2) శ్రీ గాదెవార్ అశోక్ కుమార్ తండ్రి స్వర్గీయ మనోహర్ రావు, 3) శ్రీమతి గాదెవార్ సరిత భర్త గాదెవార్ వినోద్ కుమార్ నుండి బ్యాంక్‌కు బకాయి అయిన నగదు లేదా నగదు బకాయి తిరిగి చెల్లింపు సెక్యూర్ చేయుటకు డాక్యుమెంట్లు 26.09.2016న బ్యాంకు పేరున డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేశారు మరియు దిగువ వివరించిన స్థిరాస్తి తనఖా విధానం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడినది.

తనఖాపెట్టబడిన స్థిరాస్తి దిగువ వివరించబడినది

ఆస్తి నెం.1: (యజమాని: శ్రీ గాదెవార్ వినోద్ కుమార్ తండ్రి స్వర్గీయ మనోహర్ మరియు శ్రీ గాదెవార్ అశోక్ కుమార్ తండ్రి స్వర్గీయ మనోహర్)

ఆదిలాబాద్, రాంపూర్ రోడ్ ప్రక్కన, ఇండస్ట్రియల్ ఏరియా, భొక్తాపూర్ వద్ద గల, 0.51 హెక్టార్లకు సమానమైన 1 ఎకరా 11 గుంటలు విస్తీర్ణం, సర్వే నెం.56ఎలో సివిల్ పనులు మరియు భూమి EM, (సేల్ డీడ్ నెం.865/93 తేది: 17.06.1993 మరియు విల్ డీడ్), ఆస్తి నెం.1 సరిహద్దులు: తూర్పు: సర్వే నెం.56లో గాదెవార్ వినోద్ తండ్రి గాదెవార్ మనోహర్ భూమి, పడమర: వాగు, ఉత్తరం: సర్వే నెం.72లో భూమి, దక్షిణం: సర్వే నెం.56లో విక్రయదారుల భూమి.

ఆస్తి నెం.2: (యజమాని: శ్రీమతి గాదెవార్ సరిత)

ఆదిలాబాద్, రాంపూర్ రోడ్, ఇండస్ట్రియల్ ఏరియా, భుక్తాపూర్ వద్ద గల ఎక.17.50 గుంటలు విస్తీర్ణం, సర్వే నెం.56లో సివిల్ పనులు మరియు భూమి EM, (సేల్ డీడ్ నెం.863/93 తేది: 17.06.1993), ఆస్తి నెం.2 సరిహద్దులు: తూర్పు: సర్వే నెం.72లో సునీత భర్త గణేష్‌లాల్ ఖాళీ భూమి, పడమర: సర్వే నెం.56లో విక్రయదారుల ఖాళీ భూమి, ఉత్తరం: సర్వే నెం.72లో విక్రయదారుల ఖాళీ భూమి, దక్షిణం: రోడ్.

ఆస్తి నెం.3: (యజమాని: శ్రీ గాదెవార్ వినోద్ కుమార్)

ఆదిలాబాద్, మున్సిపాలిటీ పరిధిలో, భొక్తాపూర్, ఆదిలాబాద్ వద్ద గల, ఎక.0.21 1/2 గుంటలు మొత్తం విస్తీర్ణం, సర్వే నెం.56/1 కలిగిన భూమి, (సేల్ డీడ్ నెం.864/93 తేది: 17.06.1993), ఆస్తి నెం.3 సరిహద్దులు: తూర్పు: సర్వే నెం.56లో గాదెవార్ సరిత ఖాళీ భూమి, పడమర: సర్వే నెం.56లో విక్రయదారు ఖాళీ భూమి, ఉత్తరం: సర్వే నెం.72లో విక్రయదారు ఖాళీ భూమి, దక్షిణం: రోడ్.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో పాటుగా 30-09-2024 నాటికి రూ. 4,28,01,952.78 (నాలుగు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల ఒక వేయి తొమ్మిది వందల యాభై రెండు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే)ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని ఉపయోగించడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ యొక్క అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వాటితో లావాదేవీ నిర్వహించుట నుండి మీరు నిరోధించబడుతున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

గమనిక: ఇంతకుముందరి 07-10-2024 తేదీనాటి డిమాండ్ నోటీస్ ఉపసంహరించుకోబడినదని గమనించగలరు.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా 18 అక్టోబర్ 24న నమస్తే తెలంగాణ (తెలుగు) దినపత్రిక మరియు తెలంగాణ టుడే (ఇంగ్లీష్) దినపత్రికలో ప్రచురించబడిన మా ఇంతకుముందరి డిమాండ్ నోటీస్ కొన్ని అనివార్య కారణాల వలన ఉపసంహరించుకోబడినదని గమనించగలరు.

ప్రచురణ తేది: 31-10-2024, ప్రదేశం: ఆదిలాబాద్. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వైభవంగా దండారీ వేడుకలు

గుడిహత్నూర్ : ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆదివాసులు

ఇంద్రవెల్లి : గుస్సాడీ టోపిలను ధరించి నృత్యం చేస్తున్న కలెక్టర్, అధికారులు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 30 : మండలంలోని తుమ్మగూడలో బుధవారం రాత్రి గుస్సాడీ దండారీ ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తాతోపాటు ఆసిఫాబాద్, నిజామాబాద్ అదనపు కలెక్టర్లు దీపక్‌తివారీ, సంకేత్, డీఎఫ్‌వో బాజీరావ్‌పటేళ్లు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. గుస్సాడీ టోపీలను ధరించి గుస్సాడీలతో పాటు ఆదివాసీ గిరిజన మహిళలతో కలిసి నృత్యాలు చేసి కోలాటం ఆడారు. రూ.15 వేల చొప్పున వాల్గొండా, తుమ్మగూడ గుస్సాడీ దండారీలకు అందించారు. ఆదివాసులు సమస్యలు విన్నవించగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ భాస్కర్, ఆదివాసీ పెద్దలు తోడసం దేవ్‌రావ్, వసంత్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్, అక్టోబర్ 30: గుడిహత్నూర్ మండలంలోని శాంతాపూర్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన దండారీ ఉత్సవాల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు. మండలంలోని 36 దండారీలకు రూ.15వేల చొప్పున చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ తిరుమల్‌గౌడ్, సంజీవ్ ముండె, భీంరావ్, తదితరులున్నారు.

బోథ్, అక్టోబర్ 30 : మండలంలోని బాబెరలో వేడుకల్లో బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, సురేష్, ప్రశాంత్, బొడ్డు శ్రీనివాస్, రవి, బాబు సింగ్, రూప్‌చంద్, ఇష్తేకర్ పాల్గొన్నారు.

జైనథ్, అక్టోబర్ 30 : మండలంలోని జామిని, జున్నపానీ, బోయగూడలో ఆదివాసులు నిర్వహించిన దండారీ వేడుకల్లో గ్రామ పటేళ్లు, పెద్దలు, మాజీ సర్పంచ్‌లు పెందుర్ మోహన్, అడప తిరుపతి, పెందుర్ భరత్, అడప యోగేశ్వర్, గెడం జగన్నాథ్, ఆనంద్‌రావ్, గ్రామ పటేళ్లు పాల్గొన్నారు. జామినిలో దండారీ వేడుకలపై ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శరత్ కుమార్ యాదవ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే

తాంసి(భీంపూర్), అక్టోబర్ 30 : భీంపూర్ మండలంలోని రాంపూర్‌లో గ్రామంలో దండారీ వేడుకల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని ఎత్మాసూర్ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎదులాపురం, అక్టోబర్ 30: ఆదిలాబాద్ రూరల్ మండలంలోని పందిరిలొద్దిలో పటేల్ ఎర్మ శెకు, దేవేరి సిడం కృష్ణ, మహజన్, పటేల్ కుమ్ర రాజు , సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

తలమడుగు, అక్టోబర్ 30 : మండలంలోని చర్లపల్లెలో నిర్వహించిన వేడుకల్లో ఆదిలాబాద్ ఎంపీ గొడం నగేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కనపర్తి చంద్రకాంత్, తాంసి మాజీ జడ్పీటీసీ రాజు, బొండ్ల వెంకటస్వామి, మహేందర్ యాదవ్, తాంజి మాజీ ఎంపీపీ అరుణ్, ఎల్‌టి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, రామ్ రెడ్డి, ప్రసాద్, రాంజీ, రామిరెడ్డి, మహేంతరావ్, గ్రామస్తులు, ఆదివాసులు పాల్గొన్నారు.

బోథ్, అక్టోబర్ 30 : మండలంలోని పట్నాపూర్‌లో దండారీ ఉత్సవాలకు వచ్చిన ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌కు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ పంద్రం శంకర్, న్యాయవాదులు ఆడెపు హరీశ్, కుమ్మరి విజయ్, పట్నాపూర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

ఎదులాపురం, అక్టోబర్ 30 : జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలను, కొత్త వెలుగులను నింపాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

మార్కెట్లో దీపావళి సందడి

ఆదిలాబాద్ పట్టణంలో మార్కెట్లలో బుధవారం దీపావళి పండుగ సందడి నెలకొన్నది. దీపావళి వేడుకలు, లక్ష్మీ పూజల కోసం బంతిపూలు, దీపాంతలు, పండ్లు, పటాకలు కొనేందుకు వచ్చిన ప్రజలతో మార్కెట్ రద్దీగా మారింది.

- ఫోటో గ్రాఫర్, ఆదిలాబాద్